స్కెచ్

# డ్రైవరు వీరేశం

వి. యస్. కల్యాణి

యూనివర్సిటీ బస్సు డ్రైవరు వీరేశం సూపరెంటు రూములో గోడగడియారం వంక చూశాడు కిటికానుకుని. ఒంటిగంటా ఇరవై నిముషాలయింది. ఒంటి గంటన్నరకి సరిగ్గా బస్సులు కదుల్తాయి. మిగతా డ్రైవర్లూ, కండక్టర్లూ, ఈవలా ఆవలా పచార్లు చేస్తున్నారు. కొందరు అవతలవైపు కిటికీ దగ్గర సీడలో కూర్చుని ఊసులాడుతున్నారు.

వీరేశానికక్కడ రెండేళ్ళనుంచి సర్వీసువున్నా నలుగురితోనూ, కనీసం తోటివాళ్ళతో కూడా కలిసి తిరగలేక పోతూన్నాడు. అసలు మనిషే వుంటాడు సిగ్గుపడుతూన్నట్టు. ఎవర్ని చూచో ఎవరికీ అర్థంకాదు. వీరేశాని కసలర్థంకాదు. నడుస్తూంటే బుర్ర వేలేసుకుని నడుస్తాడు. రోజుకు మూడుసార్లు యూనివర్సిటీకి సిటీకి మధ్యా రానూ పోనూ మూడు ట్రిప్పులు తనవంతు. తీరిగ్గా వున్న ప్పుడు బస్సులాగే చోటుకి ఎదురుగా ఎత్తైన ప్రదేశంవుంది. అక్కడ కూర్చుని ఏ చార్మినార్ సిగరెట్టు ముక్కో నోట్లో పెట్టుకుని కూర్చుంటూండడం లేదా తన బస్సులో డ్రైవరు సీటు మీద కాళ్లు చాచుకు పడుక్కుని ఏవో తాడూ బొంగరంలేని ఆలోచనలతో వేగిపోవటమో, లేదా మరీ అలసటగావుంటే మత్తుగా నిద్రపోవడమో, వీరేశానికి అలవాటు, దినచర్య కూడానూ.

కండక్టరు జగ్గూ కిటికీదగ్గర తన ప్రక్కగానే కూర్చుని సావకాశంగా కునుకు తీస్తూన్నాడు.

ఏం సావకాశం బొంద...ఉలికులికిపడి లేస్తూ మళ్ళీ జోగుతూ...పాపం ..ముసిలాడు...ఏదో గొణుక్కున్నాడు వీరేశం. దుమ్ము కొట్టిన పొట్టి పైజామా, దాని మీదో ముతక చొక్కా, దాన్ని కప్పుతో మాసికలు వేయబడి చేతులు చివళ్ళ లోనూ, మెడదగ్గిరా, దారాలూడుతూన్న కాకీ కోటూ, నెత్తిమీద మట్టి ఓడుతూన్న బూడిద రంగు టోపీ పక్కల్నుంచి కనిపించే నెరిసిన చెంపలూ ..జగ్గూ అవతారం,

నొక్కుకుపోయిన దవడలూ, లోపలికి పోయిన నోరూ, మనిషినిచూస్తే 'పాపం' అనిపిస్తూంటుంది వీరేశానికి.

ఎందుకో తనకీజాలి? జగ్గూకి వయసు మళ్ళింది. జీవితంలో ఎదురుచూచేవేవీ లేవు. ఏదో యింకా చుట్టుకొనివున్న కొన్ని బాధ్యతలు తప్పిస్తే అవి సరేసరి. పేదవాళ్ళ యిళ్ళల్లో అదెలాగూ తప్పదు.

తనకింకా పాతికేళ్లు దాటలేదు. ఈ నిండు జీవితం ఎలా కడతేరుతుంది! రెండేళ్ళల్లోనే ఈ రొటీను జీవితం విసిగించేస్తూ వుంది. అతనుచూసి తనే సానుభూతీ చూపుకోవాల్సి వస్తోంది. ఒకళ్ళని చూసి 'పాపం' అనుకునేపాటి అర్హత తనకెక్కడిది?

అదీ ఒకందుకు నిజమే కాబోలు తమనుచూసి తాము సానుభూతి చూపుకోనవసరం లేనివాళ్లు యింకోళ్ళ కోసం మాత్రం చూపగలరా అని?... అదీ ప్రశ్నే.

అబ్బ ..ఒక్కనిముషం తెరిపిగా వుండనివ్వదు కదా బుర్ర! మహామహా గొప్పోళ్లు, నెహ్రూలాంటి వాళ్ళకేనా బుర్రతో యింతపనుండదు కాబోలు!

నిజంగా యిది తనని పీడిస్తున్న ఏదో తెగులే.. తోటివాళ్లు నవ్వుతూ పేలుతూ, బుర్రెత్తుకుని మారాజుల్లా తిరగటం లే?...

వచ్చేపోయే స్టూడెంట్లవంక కన్నెత్తి చూడ లేడు. వెధవది! అందులో ఆడపిల్లలంటే మరీనూ... ఏమిటో చెడ్డఅభిమానం...ఏదో తక్కువతనం... కళ్ళెట్టుకుని ప్రపంచకాన్ని చూద్దామని ప్రయత్నించినా అవి అధఃపాతాళానికంటుకుంటానంటాయి.

కునుకుతూన్న జగ్గూ తల తీసుకొచ్చి తన భుజానికానించాడు. వీరేశం నవ్వుకున్నాడు.

"సరిపోయింది!... తన బస్సుకండక్టరీతను! అతనికి పుట్టెడునిద్ర."

జగ్గూ తన బుజంమీదినుంచికూడా క్రిందికి తూలబోయి 'గమ్మున' కళ్లువిప్పి పంబాళించుకుని కూర్చున్నాడు.

"వెధవ యెండ మాడ్చేస్తూంది."

తనకీ వస్తూంది నిద్రంటే రాదూమరి... వెధవ సిగరెట్టోటీ గుండెలార్చేస్తూన్నా మానబుద్ధికాదు. మాయదారి మనస్సు...

కాల్తూవున్న చార్మినార్ సిగరెట్టుముక్క కడతేరుతూ వేళ్ళు చుర్రుమంటున్నాయి మధ్య మధ్య. ఆఖరుదమ్ము అతిప్రియంగా పీల్చి గోడవ తలకి విసిరేశాడు ముక్కురంధ్రాల్లోంచి సున్నితంగా పొగవదుల్తూ.

చెయ్యీ నోరూ ఖాళీ అయ్యాయి. వెధవ జబ్బు. ఊరికేవుంటే తోచదు. పాంటుజేబులోకి చెయ్యి పోనిచ్చాడు.

సిజర్ పెట్టెలో మిగిలివున్న దొకే పక్క చార్మినార్ సిగరెట్టు. అదీ పీలుస్తే యేం?... మాయదారి మనస్సు ప్రశ్నలు వేస్తూంది... అబ్బో నీకేం కబుర్లు చెప్తావు. సాయంత్రానికదుండక పోతే ప్రాణం పిడచకట్టుకుపోదూ... గిలగిల్లాడి పోవాలి... వెధవకర్మ.

విసుగ్గా పెట్టె జేబులోకితోసి, చేతివేళ్లు క్రాపులోకి పోనిస్తూ ఓసారి తన బస్సువైపు చూశాడు వీరేశం. బస్సులో ఓ పదిమంది ఆడపిల్లలకంటే ఎక్కువలేరు. ఎంచేత చెప్మా...

లేచి నిలబడి కిటికీలోంచి తిరిగిచూశాడు గడియారం. ఇంకా అయిదు నిమిషాలుంది... పాడుటైము. వద్దనుకుంటే తొందరగా నడుస్తుంది. కదలమంటే తాబేలు నడక నడుస్తుంది... ఆఖరికి గడియారానికికూడా లోకువే కాబోలు కొందరు మనుషులంటే...

ప్రక్కన జగ్గూ ఓమాటు దగ్గి తపుక్కున ఉమ్మేసి తనవంక చూశాడు టైమెంతైందన్నట్టు.

వీరేశం చెప్పేడు. ఓమాటు తిరిగి బస్సువైపు చూసి తిరిగి తన సమాధిలో జోగడం ప్రారంభించాడు జగ్గూ...

ఇంతలో యింత నిద్రేలావస్తుందబ్బా?...

వీరేశం రెండు చేతులూ తల్లోకి పోనిచ్చి సావకాశంగా రాసుకుంటున్నాడు తలని. ఉంగరాలు తిరిగి తైలసంస్కారం అట్టేలేక బరువెక్కిన జుట్టు చేతులకి మెత్తగా గరుగ్గా తగిలింది.

వీరేశానికి తననిగూర్చి సంతోషం గలుగజేసే దొకటుంది. ఇంతమంది స్టూడెంట్లు మాలావు మర్దిస్తూంటారే తలమీది క్రాపుని. ఏదీ ఒక్కణ్ణి రమ్మను తనతో పోటీకి! తనలాగ ఉంగరాలు తిరిగి చక్కని షేపులోవున్న క్రాపెవరి కుందోనూ? అతనికదంటే మా చెడ్డ అభిమానం దాన్ని చక్కగా నూనెరాసి మెరుస్తూండేట్లు నున్నగా దువ్వకోడం బస్సులో 'రంయి' మని పోతూవుంటే ఆ గాలి తాకిడికి బుల్లిబుల్లి ఉంగరాలు విచ్చుకొని ముఖం మీద రెపరెప లాడుతూ వుంటే ఏమిటో తగని సరదా వీరేశానికి.

వెధవది! రెండు రోజుల్నుంచి నూనెచుక్క కరువైంది. క్రాపంతా బిరుసెక్కి దుమ్ము పట్టినట్టుంది.

బాధగా, గోళ్ళతో మృదువుగా చెదిరిన క్రాపుని సవరించుకున్నాడు వీరేశం.

కునికిపాట్లు పడుతూన్న జగ్గూనీ, తననూ ఒక్కసారే పలకరించాడు బస్సువైపు వెడుతూన్న ముసల్మాను డ్రైవరు ముస్తఫా. 'టైమ్ హోగయా భైయ్యా' అంటూనూ.

జగ్గూ ఉలికిపడి నుంచున్నాడు.

వీరేశం అప్రయత్నంగా బస్సువైపు చూశాడు. ఎత్తయిన కాలేజీ రాతిమెట్ల మీదినుంచి విలాసంగా దిగుతూవుంది ఓ ఆడపిల్లల గుంపు. ఓ ఇరవైమంది వరకూ వుంటారు. కొండగాలి బాగా వీస్తూంది.

రంగురంగుల చీరెలూ, షెల్వార్లూ రివ్వున వీచేగాలిలో వింతగా ఎగురుతున్నాయి.

మెట్లమీదుగా వున్న పిట్ట గోడకానుకని పనీ పాటాలేని స్టూడెంట్లు ఏవో కేరింతాలు కొట్టుకుంటున్నారు. నవ్వుకుంటున్నారు పగలబడి. 'బహుశా వీళ్ళను చూసే కాబోలు' అనుకున్నాడు బస్సువైపు నడుస్తూన్న వీరేశం.

రంగు రంగుల ఈ దృశ్యం రోజూ చూస్తూనే వుంటాడు. రోజూ కొత్తగానే వుంటుంది. చూసిన కొద్దీ చూడాలనే లాలసా ఎక్కువవుతూనే వుంటుంది తనకు.

బస్సులో ఈ రోజు తొక్కిడి తప్పదు. ఇక్కడే బస్సు నిండింది. ఇంకా సైన్సు కాలేజీ, మెడికల్ కాలేజీ దాటాలి కదా...

రానురాను ఆడపిల్లలు చదువుల కెగబడుతూ న్నట్టనిపిస్తుంది. క్రిందటేడు తనేకదూ ప్రొద్దుటి ట్రిప్‌లో ఆడాళ్ళని తీసుకొచ్చేవాడు! ఒక్కో రోజున బస్సులో సగంమంది మొగాళ్ళవరకూ కూడా ఎక్కేవారు.

ఇంక ఒంటిగంట కసలు స్పెషలు బస్సుండేదే కాదు. ఒచ్చేప్పుడూ, వెళ్ళేప్పుడు స్పెషల్ బస్సునా ఓ పదిమంది వరకూ నిలబడండే సరి పోటం లేదీయేడాది.

ఇంతమంది చదువులు వెలగబెట్టేస్తున్నారు కదా. వీళ్ళందరూ ఉద్యోగాలు చేసి పైసా కమాయించ టానికే కాబోలు!

వీళ్ళలో ఓ ఆడపిల్ల గాపుట్టినా తన జీతం ఎంత బాగుండేదనీ! వీళ్ళలో ఆడపిల్లగానా? వీళ్ళకేం! మహారాజుల పిల్లలు. తనకా కనీసపు భాగ్యం యేదో పట్టబోయి తప్పిపోయినట్టనుకుంటాడేం. వెధవ ధీమా మొగవాడని, అథఃపాతాళంలోవున్నా ఆడదంటే తనకి కూడా చులకనే!

అదంతా అనవసరం. తన జీవితం యిలా గడ వాలని ముచ్చటగా మూడు వరసల్లో ముందా బ్రహ్మ రాసి పెట్టేడు. ఒక్కోప్పుడు మా చెడ్డ వెగ టుగా వుంటుంది యిలా యిందరాడపిల్లల్ని యిలా అర్థ లేకుండా మోసుకువస్తూ దిగబెడుతూవుండడం ఏం బ్రతుకూ అని వెధవది.

మళ్ళీ ఒక్కోసారి మనసులో రహస్యం చెప్పొద్దూ! చిలకల్లా తయారైన ఆడపిల్లలు బస్సెక్కుతూంటే, దిగుతూంటే మధ్యమధ్య పక్కన కూర్చున్నపిల్లల చీరకొంగులూ, షెల్వార్ అంచులూ గాలిపాటున తనకు మృదువుగాతగుల్తూ వుంటే అదీ బాగానే వుంటుంది.

ఓసారి డ్రైవరు బాజీగాడన్నాడు 'లక్కీ ఛాన్సు రోయ్. ఆడపిల్లల బస్సు కేశారంటగా నిన్ను' అంటూను.

వెకిలి వెధవ! లక్కీఛాన్సేమిటీ వాడిబొందా నాబొందానూ. ఒక్కోపిల్ల కెంత పొగరనీ లోకాలు ఏలేస్తున్నట్టు వేషాలు. ఓసారి ఓస్టాప్‌లో ఆపడానికి పీల్లో, తనకే వినబడకో, రెండూగాక మరెందుకో కొంచెం దూరంగా బస్సాపేడు. మీదపడేట్టు 'కంయి' మందోపిల్ల. 'చెవులకి వినబడదా' అనడిగింది. మొగాళ్లు అలా అనడం అంతవరకూ తనకు తెలి యదు. తనకభిమానం వచ్చింది. తనూ అన్నాడం దుకు తగ్గట్టుగా జగ్గూ. తర్వాతన్నాడు. 'అల్లా అనకురా నాయనా' అని ఏదో ములిగిపోతుందట! ముసలాడు.

బస్సు మధ్య తెల్లని మెలికలుతిరిగిన బాటమీద సాగిపోతూవుంది.

'అడికిమెట్!' అన్నారు కండక్టరు జగ్గూ

వీరేశం స్టాప్ చేసి వెనుదిరిగి చూశాడు మామూ లుగా.

ఎదరసీటుమీద ఆపిల్ల కనిపించింది. ఆపిల్ల తన కేసి చూసీ చూడనట్టు చూసి తల తిప్పేసుకుంది. వీరేశం చూశాడు. ఆ అమ్మాయి పక్కపిల్లతో ఏదో చెప్తూ నవ్వుతూంది.

కారు తిరిగి స్టార్టుచేశాడు వీరేశం.

క్రిందటేడు సరిగ్గా తనసీటు వెనకనున్న సీటులో ఓ అమ్మాయి కూర్చునేది కొన్నిసార్లు ఆ అమ్మాయి తనకి బాగాగుర్తు అదంతా ఓ కథవుంది. ఇప్పుడా సీటు ఓ పెద్దావిడాక్రమించింది. ఆడపిల్లలకి తోడుగా యూనివర్సిటీ వాళ్లు జీతంయిచ్చి వీళ్ళని పెడతారట! అల్లేం పనిచేస్తారో దేవుడికే తెలుసు.

ఆ సంగతెందుగ్గానీ అప్పుడు ఆపిల్లకీ తనసీటుకీ ఎడంమధ్యనున్న చెక్కమాత్రమే ఓసారి ఆ అమ్మాయి పక్కనున్న పిల్లతో హిందీలో అన్నది.

'ప్రొఫైల్ దేఖోజీ సినీయాక్టర్ దేవానంద్' తనెందుకో వెనక్కు తిరిగేడు. ఏ ఆలోచనా తనలోలేదు. అప్రయత్నంగా చూశాడు. వాళ్లు ముఖాలు మరోవైపు తిప్పుకుని నవ్వుకున్నారు. అప్పుడు తట్టింది వీరేశానికి. అతనిగురించే కాబో లని! ప్రొఫైలంటే అర్థంకాలేదనికి. ఎలాగో తంటాలుపడి తెలుసుకున్నాడు ఎవర్నో అడిగి.

ఓ వీరేశం బ్రహ్మానంద పడిపోయాడు. తనని కూడా మెచ్చుకునే వాళ్లు లోకంలో ఉన్నారని.

అందులోనూ సినీయాక్టరుతో పోల్చడమంటే ఈరోజుల్లో మాటలామరి...

అంచేతే ఆఎదర కూర్చున్న పిల్లంటే తన కభి మానం.

కారు 'చౌరస్తా'లోకి వచ్చింది. జగ్గా అడిగాడు. 'లక్ డీకా ఫ్రూల్ కో కోయీ హై' అంటూనూ తురకపిల్లలు చాలామంది ఉర్దూ మాట్లాడాలి.

'హై' అన్నారెవరో.

డ్రైవరు వీరేశం చౌరస్తా దాటించి కారును ఖైరతాబాదు వెళ్ళే రోడ్డువైపు మళ్ళించాడు. బస్సు 'ఝూమ్' మంటూ సాగిపోయింది. రోడ్డు మీద.

'లక్ డీకాఫ్రూల్ ' దగ్గిర కారాపేడు. పక్కకు చూశేడు వీరేశం. జగ్గా క్రిందకిదిగి నిలుచున్నాడు. దిగేవాళ్ళకోసం.

ఒక్కసారిగా ఫెళ్ళున నవ్వేరు చప్పట్లు చరుస్తూ.

బ్రహ్మరాక్షసి భీకరాట్టహాసంగా వినిపించింది గాబోలు జగ్గా తెల్లముఖం వేసి బస్సెక్కేడు.

వీరేశానికి ఒళ్ళు మండింది.

చేసింది చాలక ఆ నవ్వులేంటీ అంట?

అభిమానం వచ్చింది. కండక్టరువంక కోపంగా చూశాడు. అతనుమాత్రం ఏంచేస్తాడు? పాపం.

"సరిగ్గా కనుక్కో అక్కర్లా" తను రెట్టించి అడిగేడు. తనడిగినందుకు కాబోలు తిరిగి నవ్వేరు కాలేజీ పిల్లలు.

వీరేశానికి ముళ్ళమీద కూర్చున్నట్లుగా వుంది.

ఇక ఆపమన్నచోటుకు అరఫర్లాంగు అవతల ఆపుతూవచ్చాడు ఆమైన వినబడనట్లు.

విసుకున్నారు. ఏదో అన్నాడు. వీరేశం వినిపించుకోలేదు. జగ్గా పైసలు చేశాడు.

మొత్తానికావేళ తగిన శాస్త్రి చేశానన్నీ తృప్తి లభించిందతనికి అన్నింటికన్నా అతణ్ణి బాధించిందొకటీ.

నవ్వి చప్పట్లు చరిచి వారిలో ముఖ్యంగా ఆ పిల్లవుంది! అటుతర్వాత మూడో రోజున కాబోలు ఉదయం ట్రిప్పుకు సిటీకి రాబోతూ ఏదో పనిమీద సూపరెంటుదగ్గరికి వెళ్ళేడు.

సూపరెంటు కోపంగా చూశాడు.

వీరేశానికి చెమటలు పోశాయి!

"వెధవ్వేషా లేస్తున్నావట...రిపోర్టు లొస్తున్నాయి. ఏం మజాకా అనుకున్నావా ఆడపిల్లల్తో? జాగ్రత్త, మొదటిదీ ఆఖరిదీ యిదే వార్నింగ్. 112 నెంబరు బస్సుకు మార్చాం. అసలు డిస్‌మిస్ కావలసింది."

వీరేశానికి దుఃఖం పొంగివచ్చింది. తనకు జరిగిన నష్టం అట్టే లేకపోయినా తన పరువు గంగపాలు కాలేదా?

కూడా వున్న జగ్గా, అవమానం తనది కాదన్నట్టు అదే తెల్లముఖంతో చూశాడు.

కంటినీరు కనబడకుండా విసురుగా బయటికి నడచి వచ్చేశాడు వీరేశం.

# అభిసారిక

ఈవనము నామనము
వలపు వాసనలలమ
నిను వెదకుకొన బోదురా నాస్వామి
నీపొందు గోసబోదురా!
నన్నుగని తరుశాఖ
గుసగుసలెవో సలుప
నినుదాచె ననుకొందురా నాస్వామి
అలవేచికొని వుందురా!

గాలి పిల్లన గ్రోవి
వెదురుగు బురుల మ్రోయ
నీపాటె యనుకొందురా నాస్వామి
నిలిచినే నాలింతురా!
నిదురించు నామనసు
మమతలెవో మేలుకొని
నీకొరకె పలవించురా నాస్వామి
నీపేరె తలపించురా!

సంకేత స్థలమనక
సమయా సమయమనక
బ్రతుకంత గాలింతురా నాస్వామి
పట్టి నినుసాధింతురా!

—శశాంక.